క్లుప్తంగా

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



కుమ్మరవాండ్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ బత్తల హరిప్రసాద్, మణికంఠనాయక్

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో గురువారం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. బత్తల హరిప్రసాద్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్ ఎన్నికల ప్రచారం ముమ్మురంగా నిర్వహించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. సీనియర్ నాయకులు బత్తల ఆదినారాయణ,అంజాన్,బాబు,శ్రీకాంత్,మహబూబ్,బాలాజీతో పాటు పలువురు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ముత్యాలచెరువులో కౌన్సిలర్ లింగాల కృపాకర్‌రెడ్డి ప్రచారం చేపట్టారు.

ప్రకాష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

కనగానపల్లి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిద్దామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. మండలంలోని ముక్తాపురం, మామిళ్లపల్లి, కనగానపల్లి, తగరకుంట, పాతపాళ్యం, ముత్తువకుంట్ల గ్రామాల్లో గురువారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరఫున పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు బ్యాలెట్ నమూనా పత్రాలను చూపుతూ వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ముక్తాపురం, తరగకుంట గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామక్రిష్ణ, సూర్యశేఖర్‌రెడ్డి, ఓబిలేసు, తగరకుంట ఎంపీటీసీ క్రిష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి, చంద్రా, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ బలగాల కవాతు

ధర్మవరం అర్బన్: పట్టణంలో గురువారం సాయంత్రం ప్రధాన రహదారులపై బీఎస్ఎఫ్ స్పెషల్ ఫోర్స్ కవాతు చేపట్టింది. సీఐ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

బత్తలపల్లి: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ పి.శ్రీనివాసులు హెచ్చరించారు. గురువారం సాయంత్రం మాల్యవంతం, ఎం.చెర్లోపల్లి, అనంతసాగరం, వెంకటగారిపల్లి గ్రామాల్లో కేరళ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఏఎస్‌ఐ సోమశేఖర్‌ఖాన్ పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: ముష్టికోవెల గ్రామంలో గురువారం సాయంత్రం చెన్నేకొత్తపల్లి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేంద్ర బలగాల సిబ్బందితో కలసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

సజావుగా పోస్టల్ బ్యాలెట్

ధర్మవరం అర్బన్: పట్టణంలోని బీఎస్‌ఆర్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా జరిగింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను అదనంగా ఒకరోజు పెంచామని ఆర్‌ఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. మొత్తం 81 మంది పోస్టల్ బ్యాలెట్ వేశారు.

మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గవ్వల బాబు ఆకస్మిక మృతి



బాబు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ధర్మవరం రూరల్: మున్సిపల్ మాజీవైస్ చైర్మెన్ గవ్వల బాబు(లడ్డుబాబు) గురువారం ఆకస్మికంగా మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గవ్వల బాబు మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.

వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత మృతి

కనగానపల్లి: వేపకుంటకు చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, సర్పంచ్ పద్మావతి భర్త నామాల నారాయణరెడ్డి (55) గురువారం ఆకస్మికంగా మృతి చెందారు మృతుడికి భార్య పద్మావతి, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, గంగుల భానుమతితో పాటు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వేపకుంట గ్రామానికి వెళ్లి మృతుడు నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, నాయకులు సుధీర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ముత్యాలు, రామలింగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

దళితద్రోహి చంద్రబాబు

రామగిరి: దళితద్రోహి చంద్రబాబు అని వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెన్నోబులేష్, రాప్తాడు ఎస్సీ సెల్ కన్వీనర్ బండారు అనిల్‌కుమార్ అన్నారు. గురువారం గరిమేకలపల్లి, ఎంసి.పల్లి, తిమ్మాపురం, చెర్లోపల్లిలో పర్యటించారు. చంద్రబాబు ఇచ్చే హామీలు నమ్మి మోసపోవద్దన్నారు. పరిటాల కుటుంబం ఎన్నికల్లో మాత్రమే దళితులను దగ్గరకు తీసుకుంటుందన్నారు. చంద్రశేఖర్, ముత్యాలు, రామాంజి, కొల్లప్ప, సుబ్రహ్మణ్యం, సిద్ధన్న, గుండప్ప పాల్గొన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ ధర్మవరం

కోట్ల నిధులతో ధర్మవరంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం

36కి.మీ రహదారులు	రూ.32 కోట్లు
220 కిలోమీటర్లు డ్రైనేజీలు	రూ.26కోట్లు
మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి నిర్మాణం	రూ.12.60 కోట్లు
అర్బన్ హెల్త్ సెంటర్లు	రూ.24 కోట్లు
లెగసి వేస్ట్ ప్రాసెస్ యూనిట్	రూ.72 కోట్లు
కూరగాయల మార్కెట్	రూ.7.55 కోట్లు
మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు	రూ. 1.55కోట్లు



రూ.12.60 కోట్లతో నూతనంగా నిర్మించిన మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి

ధర్మవరం/ధర్మవరం అర్బన్: ధర్మవరం పట్టణం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చొరవతో పట్టణంలో అభివృద్ధి పరుగులు పెట్టింది. ప్రధానంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రత్యేక కృషితో రూ.85కోట్లకుపైగా వెచ్చించి కేతిరెడ్డి సూర్యప్రతాప్‌రెడ్డి శాశ్వత తాగునీటి పథకంతో పట్టణంలో ప్రతి ఇంటింటా తాగునీటి సమస్యను పరిష్కరించారు. ధర్మవరంలో పోతుకుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అయింది. రూ.కోట్లు వెచ్చించి రహదారులు, ఆసుపత్రులు, అర్బన్ హెల్త్ సెంటర్లు, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల నిర్మాణం చేపట్టారు.

అభివృద్ధికి చిరునామా కేతిరెడ్డి



ధర్మవరం నియోజకవర్గంలో గతంలో ఏ ఎమ్మెల్యే కూడా అభివృద్ధి చేయలేదు. ధర్మవరం ఎమ్మెల్యేగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి అంటే ఇలా ఉంటుందా అని చూపించాడు. అభివృద్ధికి చిరునామాగా మారాడు. ఇలాంటి నాయకుడు ఉంటేనే భవిష్యత్తు తరాలకు కూడా మంచి జరుగుతుంది.

– నరసింహులు, కొత్తపేట, ధర్మవరం

నూతన ప్రభుత్వ ఆసుపత్రితో ఉపయోగం



నూతనంగా నిర్మించిన మదర్ అండ్ చైల్డ్ ఆసుపత్రి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోంది. పట్టణంలో తాగునీటి సమస్య తీర్చిన దేవుడు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి. వార్డుల్లో అర్బన్ హెల్త్ సెంటర్లను నిర్మించి వార్డుల్లోని ప్రజలకు వైద్యం అందిస్తున్నారు. పట్టణంలో ఎలాంటి సమస్య లేకుండా ప్రజలందరికీ అన్ని సదుపాయాలు కల్పించారు.

– జనార్ధన్, యాదవవీధి, ధర్మవరం

జగనన్నది విశ్వసనీయత.. బాబుది వంచన



ధర్మవరంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



బత్తలపల్లి రోడ్ షోకు తరలివచ్చిన భారీ జనసందోహం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి
- బత్తలపల్లి రోడ్ షోకు అనూహ్య స్పందన

బత్తలపల్లి: జగనన్న అంటే విశ్వసనీయత, చంద్రబాబు అంటే వంచన అని రాష్ట్ర ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, ఎంపీపీ బగ్గిరి త్రివేణి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, ఉపాధ్యక్షులు కోటి సురేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు కోటి నరేష్‌కుమార్, సర్పంచులు అక్కింకాశమ్మ, చెడిపోతుల గోపాల్, సానే జయచంద్రారెడ్డి, బండి వీరనారప్ప, చల్లా క్రిష్ణాతోపాటు మండల నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం, రోడ్డుషో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏపీ కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబుకు సముచితస్థానం కల్పించామన్నారు. పదేళ్ల కిందట కోటి బాబును ఎంపీపీ చేయాలనుకున్నప్పుడు టీడీపీ వాళ్లందరూ రాళ్లదాడి చేశారన్నారు. ఐదేళ్లలో ఆరోగ్యం బాలోదని, మిద్దె నుంచి ఒక్క మెట్టూ దిగలేదని, ఇప్పుడు డాక్టర్ అసత్యకుమార్ విటమిన్–ఎం ఇవ్వగానే బలం వచ్చి జింక పిల్లలా తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. అందరి ఇళ్లల్లోకి వెళ్లి ఏడుస్తుడని, అతడి విషయంలో తాను మోసపోయాయని, ఎవరూ మోసపోవద్దని కోరారు.

ఆయన.. అసత్యకుమార్..

బీజేపీ అభ్యర్థి అసలు పేరు సత్యనారాయణ, కానీ సత్యకుమార్ అని చెప్పుకుంటున్నాడని ఎమ్మెల్యే విమర్శించారు. కులం పేరు చెప్పుకోలేదు. ఎన్నికల అఫడవిట్‌లో భార్యలేదు, కానీ భార్యని అని చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. ఈయన బాగోతం గురించి ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు బావమరిది ఇటీవలే బహిర్గతం చేశారన్నారు. డిల్లీలో ఏమి చేస్తున్నాడు, కంపెనీలు, ఫ్యాక్టరీలు ఉన్నాయా అని అడిగితే సమాధానం లేదన్నారు. ఇతను ఢిల్లీలో బ్రోకర్ పని చేస్తున్నాడని, ఇలాంటి వ్యక్తులను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యేగా తనకు 1వ నెంబర్, ఎంపీగా బోయ శాంతమ్మకు 3వ నంబర్‌లోని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అంతకు ముందు కేతిరెడ్డికి గజమాలలు, పెద్ద ఎత్తున బాణాసంచాలు కాలుస్తూ స్వాగతం పలికారు. కురుబలు కంబడి, గొర్రె పిల్లను బహుమతికి అందజేశారు, ముస్లింలు గజమాలతో సన్మానించారు. శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటి సురేష్ ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రాంభూపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



బహిరంగసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

కేతిరెడ్డికి అపూర్వ స్వాగతం

ధర్మవరం అర్బన్: జగనే మన నమ్మకం.. కేతిరెడ్డే మన ధైర్యం అంటూ వార్డు ప్రజలు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి అపూర్వ స్వాగతం పలికారు. పట్టణంలోని 14,18,19,20 వార్డుల్లో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి గజమాలలతో సన్మానాలు, వీధుల్లో పూల వర్షం కురిపించారు. గుమ్మడికాయలు ఎమ్మెల్యేకి మహిళలు దిష్టి తీశారు. బాణసంచా కాలుస్తూ అభిమానులు జై కేతిరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నమస్కరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో 14వవార్డు కౌన్సిలర్ గజ్జల శివ, 18వవార్డు ఇన్‌చార్జ్ కాళంగి శ్రీనివాసులు, 19వవార్డు కేశగాళ్ళ రామలక్ష్మి, ఇన్‌చార్జ్ కృష్ణమూర్తి, 20వవార్డు కౌన్సిలర్ లింగం నిర్మల, వార్డు ఇన్‌చార్జ్ ఉడుముల రాము, చేనేత నాయకులు గడ్డం శ్రీనివాసులు, బీరే ఎర్రిస్వామి, గుర్రం రాజా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జగనన్న మరోసారి సీఎం కావడం తథ్యం

నల్లచెరువు: వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధించి జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బత్తల వెంకటరమణ అన్నారు. బాలేపల్లి, నల్లచెరువు పంచాయతీల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్‌కు మద్దతుగా గ్రామస్తులు సాయిబాబా గుడి నుండి కమ్మవారి పల్లి వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ బసిరెడ్డి అనిత విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, మండల కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, సింగల్ విండో అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచ్ పంచత్నమ్మ, సోనాలమ్మ, ఎంపీటీసీ మధవిలత, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి రవి కుమార్‌రెడ్డి, అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, మైనార్టీ కార్యదర్శి నజీర్, నాయకులు రమణారెడ్డి, నిరంజన్ రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, పెద్ద మౌళాలి, హైటెక్ రమణ నాయక్, అల్లాపల్లి రామాంజనేయులు, రఫీ,శేఖర్ రెడ్డి దివాకర్‌రెడ్డి, లోక సాయిరెడ్డి, నారాయణరెడ్డి, ఆంజనప్ప నాయక్, కళ్లిపల్లి శ్రీనివాసులు, నరసింహారెడ్డి, హనుమంతురెడ్డి, వెంకటరెడ్డి, ఎంఆర్ ఆంజనప్ప, బాబూరెడ్డి, బాలక్రిష్ణ నాయక్,రమేష్ నాయక్, క్రిష్టా నాయక్, డీజే ఈశ్వర్‌రెడ్డి,ప్రసాద్‌రెడ్డి, డీఎస్, నారాయణరెడ్డి, కడపల భాస్కర్‌రెడ్డి రామమోహన్‌రెడ్డి, మహ్మద్ రఫీ, మొండెం చంద్రశేఖర్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, నారాయణప్ప, శంషీర్ తదితరులు పాల్గొన్నారు.



కమ్మవారిపల్లిలో ప్రచారం చేస్తున్న పూల శ్రీనివాసరెడ్డి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



ప్రచారం చేస్తున్న ఎంజీ రెడ్డి, వజ్ర భాస్కర్‌రెడ్డి

తనకల్లు: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బీఎస్ మక్బూల్ అహ్మద్, బోయ శాంతమ్మను గెలిపించాలని హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్‌రెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త, యువనేత ఎంజీ రెడ్డి కోరారు. తనకల్లు మేజర్ పంచాయితీలోని పరాకువాండ్లపల్లి, కోటూరు గ్రామాలలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్‌దేశాయ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ హిమధర్‌రెడ్డి, నాయకులు సానే రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, దివాకర్‌రెడ్డి, లక్ష్మయ్య,లక్ష్మీదేవి, వకీలు రమణ, ఖాజా, జబీవుల్లా, మహమ్మద్, అన్వర్, భాస్కర్‌రెడ్డి, షఫీ, రామకృష్ణారెడ్డి, చంద్ర, ఉత్తన్న, హిమగిరిజ, సాలెమ్మ, సుబ్రమ్మ, లక్ష్మీదేవి, రమణమ్మ, అరుణమ్మ, రామకృష్ణ, భక్తవత్సలరెడ్డి, గణేష్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, సమరసింహారెడ్డి, వినోద్‌కుమార్, బీఎస్ నిజాం, తబ్రేజ్, శ్రీనివాసులు, రఫీ, రామమోహన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, హేమశేఖర్ రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులు



రామగిరిలో ప్రచారంలో పాల్గొన్న మణెమ్మ



పేరూరులో సునీత ప్రచారంలో శ్యామల

రామగిరి: ఎన్నికల ప్రచారంలో పలు శాఖల ఉద్యోగులు నిబంధనలు ఉల్లంఘించి పాల్గొంటున్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన టీడీపీ ప్రచారంలో మోడల్ స్కూల్ హాస్టల్‌లో నైట్‌వాచ్ ఉమెన్‌గా పని చేస్తున్న మణెమ్మ పాల్గొనింది. టీడీపీకి ఓటు వేయాలని ప్రచారం చేసింది. అలాగే పేరూరు ఏపీఆర్ఎస్ (బాలుర) పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న శ్యామల మూడు రోజుల క్రితం పేరూరుకు వచ్చిన పరిటాల సునీతకు మద్దతుగా ప్రచారం చేసింది. ఉద్యోగులు తమ విధులను మరిచి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ఎన్‌పీకుంట: ముదుపులజీవి, కొండమూలకటకంవారిపల్లి, గురికానివారిపల్లిలో తాగునీటి సమస్యను వైఎస్సార్‌సీపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎం.హరీష్‌రెడ్డి పరిష్కరించారు. ప్రజలు సమస్యను ఆయన దృష్టికి తీసుకుపోవడంతో సొంత ఖర్చులతో మోటర్లు మరమ్మతు చేయించి సమస్య తీర్చారు.

ఎన్నికల్లో టీడీపీకి గుణపాఠం చెప్పండి



తలుపులలో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

- ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్

తలుపుల : ఈనెల 13న ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి టీడీపీకి గుణపాఠం చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ ఓటర్లకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం భారీ రోడ్‌షో నిర్వహించారు. మక్బూల్‌తో పాటు, ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రబాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా హాజరయ్యారు. ఈ రోడ్‌షోకు పెద్దసంఖ్యలో జనం తరలివచ్చారు. ఈసందర్భంగా నాయకులు మక్బూల్‌కు భారీ గజమాలలను క్రేన్‌తో వేసి ఘన స్వాగతం పలికారు. ఊరి చివర ఆంజనేయస్వామి గుడి వద్దనుంచి అడుగడుగునా పూలవర్షం కురిపించారు. స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ తలుపులలో ఏదో అయిపోయింది అని పచ్చపార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, ఈ జనాన్ని చూస్తే వారికి గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ఖాయమన్నారు. ప్రజల అభిమానానికి ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. జగనన్న ముస్లింల పక్షపాతి అని, ఆయన 4 శాతం రిజర్వేషన్‌కు కట్టుబడి ఉన్నారని, బీజేపీతో జతకట్టిన టీడీపీ రిజ్వరేషన్ అడ్డుకుంటుందా అని సవాల్ విసిరారు. రిజర్వేషన్ కోసం ఎంతకైనా పోరడతానని ప్రకటించిన జగనన్నకు ముస్లింలు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రోడ్‌షో పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. వాహనాలు పంపకపోయినా స్వచ్ఛందంగా వేలాది మంది రావడం విశేషం. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్ అహమ్మద్, జెడ్పీటీసీ ఏ.సుధారాణి, ఎంపీపీ రఫినాయక్, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకేబాబు, సర్పంచ్‌లు కుర్లి శివారెడ్డి, కొండారెడ్డి, షేక్షావలి, దివాన్‌వలి, శీనానాయక్, వెంకటపతినాయుడు, పెద్దినాయుడు, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి 40 టీడీపీ కుటుంబాలు



ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు



వైఎస్సార్‌సీపీలో చేరిన గుడ్డంపల్లి తండా వాసులు

ధర్మవరం రూరల్: పోతుకుంట, పోతుకుంట కాలనీలకు చెందిన 40 టీడీపీ కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన నివాసంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నులక రామయ్య, సర్పంచ్ దంపతులు అంగజాల నాగవేణి, అంగజాల రాజు, ఆదినారాయణరెడ్డి, వెంకటేష్, గవ్వల ప్రభాకర్, జయరాం పాల్గొన్నారు.

ముదిగుబ్బ: గుడ్డంపల్లి తండాకు చెందిన పలు కుటుంబాలు గురువారం ముదిగుబ్బలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఇందుకూరి నారాయణరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి ఆయన కండువాను వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో భీమానాయక్, జయచంద్ర నాయక్, సాయికుమార్ నాయక్, శివశంకర్ నాయక్, ప్రకాష్ నాయక్, శ్రీరామ్ నాయక్, అశోక్ నాయక్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పృధ్వీనాయక్, పరమేశ్ నాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు వున్నారు.

గ్రామాల్లో హోరెత్తిన ఎన్నికల ప్రచారం



ఓబుళంపల్లిలో ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

చెన్నేకొత్తపల్లి: కుల, మత, ప్రాంతం అనే తేడా లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి. ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని నరసింగరాయనిపల్లి, ఓబుళంపల్లి, ఆమిదాలకుంట, చిన్నంపేట, హరియాన్‌చెరువు గ్రామాల్లో ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు అమలు చేసున్న జననన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, హిందూపురం పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఓటేసిన 124 మంది

ధర్మవరం అర్బన్: ధర్మవరం నియోజకవర్గంలో ఇంటి వద్దనే 124 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి గురువారం తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా నడవలేని వికలాంగులు, 85 ఏళ్లు పైబడిన వృద్ధులు తమ ఓటు హక్కును ఇంటిలోనే ఉపయోగించుకునేలా ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చిందన్నారు. అందులో భాగంగా 132 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. అందులో 124 మంది ఓటేయగా ఆరుగురు మృతి చెందారని, ఇద్దరు ఓటర్లు రాలేదని తెలిపారు.

సీఎం జగన్‌తోనే సర్వతోముఖాభివృద్ధి



కునుకుంట్లలో ప్రచారం చేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: సీఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. పిన్నదరి, పూల ఓబయ్యపల్లి, పుల్లంపల్లి, కునుకుంట్లలో గురువారం ఆయన ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థ తదితరులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, బోయ శాంతమ్మను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పారాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, పాళ్యం రమణ, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్, సర్పంచులు ఆదెప్ప, నారాయణస్వామి, వడ్డి లావణ్య, పుల్లయ్య, ఎంపీటీసీ సభ్యులు చంద్రబాబు, పెద్దన్న, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాసులు, ఆనందరెడ్డి, పుల్లారెడ్డి, శంకర్‌రెడ్డి, సల్లాపురం బాలరమణారెడ్డి, వడ్డి లింగారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పాటిల్ ప్రకాష్‌రెడ్డి, తిమ్మారెడ్డి, హనుమంతరెడ్డి, యువజన మండల కన్వీనర్ సిద్దే మోహన్‌రెడ్డి, సిద్దే ఆదిరెడ్డి, మదమంచి మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మర్రి మాకులపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకులు చిగుళ్లరేవు శ్రీనివాసరెడ్డి, మేదిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మేదిరెడ్డి కృష్ణారెడ్డి ప్రచారం చేపట్టారు.

బత్తలపల్లి: వెంకటగారిపల్లి, అనంతసాగరం గ్రామాల్లో గురువారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, నాయకులు గుర్రం నరసింహారెడ్డి, సింగమనేని వెంకటేష్, గుమ్మడి అనంతరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాసులు, డీలర్ ఆదెప్ప, బోయపాటి సూరీ, వెంకటరాముడు, నాగరాజు, పోతలయ్య, ఫక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్: పోతులనాగేపల్లి, కనంపల్లి, ఏలుకుంట్ల , బుడ్డారెడ్డిపల్లిలో గురువారం వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు చౌడప్ప, బడన్నపల్లి నరసింహులు, అంజి, ముట్ట రామాంజినేయులు, పోతులయ్య విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, బోయ శాంతమ్మను గెలిపించాలని కోరారు.